పెండింగ్ కేసులు లేకుండా చూడాలి: ఎస్పీ

సూర్యాపేట టౌన్, జనవరి 29: పెండింగ్ కేసులు, ఫిర్యాదులు లేకుండా చూడాలని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలీసు అధికారుల నెలవారీ సమీక్షలో ఆయన మాట్లాడారు. ఫిర్యాదులపై త్వరగా స్పందించాలని సూచించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని తెలిపారు. సమావేశంలో ఏఆర్ అదనపు ఎస్పీ జనార్దన్‌రెడ్డి, సూర్యాపేట డీఎస్పీ రవి, కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, ఏఆర్ డీఎస్పీ నరసింహాచారి, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ నాగభూషణం, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ హరిబాబు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ ప్రత్యేకాధికారిగా అదనపు కలెక్టర్ బాధ్యతలు

ప్రత్యేకాధికారికి స్వాగతం పలుకుతున్న ఉద్యోగులు

సూర్యాపేట టౌన్, జనవరి 29: మున్సిపాలిటీల పాలక వర్గం గడువు ముగిసిపోవడంతో ప్రభుత్వం జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలకు ప్రత్యేకాధికారులను నియమించింది. సూర్యాపేట మున్సిపాలిటీకి ప్రత్యేకాధికారిగా నియమితులైన జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు బుధవారం మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, కార్యాలయ అధికారులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వ తంటాలు

- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు భూపాల్‌రెడ్డి

అనంతగిరి, జనవరి 29: బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం నానా తంటాలు పడుతోందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నల్లా భూపాల్‌రెడ్డి విమర్శించారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ బీఆర్ఎస్ హయాంలో అనంతగిరిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తుచేశారు. పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనపై ప్రశ్నించిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులపై అక్రమ కేసులు పెట్టడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పరాభవం తప్పదని అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు అప్పజ్ల్, పందిరి వీరయ్య, వెంకటేశ్వర్లు, ఏడుకొండలు, బోసు, సైదా, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలి'

మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సైదులు

మోతె, జనవరి 29: మండల కేంద్రంలో ఈ నెల 31న నిర్వహించే బీఆర్ఎస్ సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు శీలం సైదులు కోరారు. బుధవారం మండల పరిధిలోని హుస్సేనాబాద్ గ్రామంలో మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి నివాసంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సిద్ధం చేయడమే లక్ష్యంగా జరిగే ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఏలూరి వెంకటేశ్వరరావు, మండల యూత్ అధ్యక్షుడు జానీపాషా, మండల నాయకులు నూకల శ్రీనివాస్‌రెడ్డి, నవీల రామకోటి, గుగులోతు శంకర్‌నాయక్, దేవల నాయక్, పల్సు మల్సూర్, మైనపాటి శ్రీనివాస్‌రెడ్డి, సాజ్య నాయక్, వడ్డె వీరయ్య, మారయ్య, జిల్లెపల్లి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతులు

తిరుమలగిరి, జనవరి 29: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి 420 హామీలను అమలు చేసే బుద్ధిని ప్రసాదించాలని కోరుతూ తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఆధ్వర్యంలో నేడు నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించనున్న మహాత్మా గాంధీ విగ్రహానికి వినతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని చేపడుతున్న ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

తుంగతుర్తి: కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయకపోవడంపై నేడు తుంగతుర్తిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య కోరారు. స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ హాజరవుతారని తెలిపారు. సమావేశంలో నాయకులు గోపగాని వెంకన్న, లతీఫ్, వెంకటేశ్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

వరి సాగుపై రైతులకు అవగాహన

రైతులకు అవగాహన కల్పిస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు

సూర్యాపేట రూరల్, జనవరి 29: వరి సాగులో డ్రమ్‌సీడర్, వెదజల్లే పద్ధతులతో అధిక దిగుబడులు సాధించొచ్చని గడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్తలు డి.నరేశ్, కిరణ్ తెలిపారు. బుధవారం పట్టణ పరిధిలోని కుసుమవారిగూడెంలో డ్రమ్‌సీడర్, వెదజల్లే పద్ధతుల్లో వరి సాగుతో పాటు వరిలో డ్రోన్ ద్వారా కలుపు మందు పిచికారీపై రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా చీడపీడల సమస్య, నీటి యాజమాన్యం, కలుపు యాజమాన్యంపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ పరిశోధన సంస్థ రిసెర్చ్ అసోసియేట్ ఎస్.కవిరాజు, వ్యవసాయ విద్యార్థులు, రైతులు లింగారెడ్డి, శ్యామ్‌సుందర్‌రెడ్డి, సైదులు, వెంకట్‌రెడ్డి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

డాక్యుమెంట్స్ పోయినవి
సూర్యాపేట జిల్లా, సూర్యాపేట పట్టణ చర్చి కాంపౌండ్ కాపురస్తులు కొండూరు సౌమ్య, D/o. రమేష్, మా స్థిరాస్తి ఇంటి యొక్క డస్తావేజులు పోయినవి. లింక్ డాక్యుమెంట్ నెం. 1) 1135/2011, 2) 2970/2011, 3)6313/2011 ఒరిజినల్ డాక్యుమెంట్స్ నేను PSR సెంటర్ నుండి పాత బస్టాండుకు వెళ్తుండగా మార్గమధ్యలో జారిపడిపోయినవి. ఎవరికైన దొరికినవో ఈ నెంబర్‌కు తెలియపర్చగలరు.
Cell: 8186877624

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | రామన్నపేట: 9182777638

ఎత్తిపోతల పథకాలకు భూసేకరణ చేపట్టాలి

- ఆర్అండ్ఆర్ కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డి

సమీక్ష నిర్వహిస్తున్న కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, జనవరి 29: జిల్లాలో నాలుగు కొత్త ఎత్తిపోతల పథకాలకు భూసేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని భూసేకరణ, ఆర్అండ్ఆర్ కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌తో కలిసి ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు నాలుగు కొత్త ఎత్తిపోతల పథకాలను మంజూరు చేసిందని తెలిపారు. పాలకవీడు మండలంలో బెట్టతండా లిఫ్ట్ ఇరిగేషన్ పథకం, చింతలపాలెం మండలంలో రాజీవ్‌గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్, అనంతగిరి మండలంలో ఉత్తమ్ పద్మావతి లిఫ్ట్ ఇరిగేషన్, కోదాడ మండలంలో రెడ్లకుంట లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను మంజూరు చేసినట్లు చెప్పారు. వాటికి కావాల్సిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి ఇరిగేషన్ శాఖకు అందించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాంబాబు, ఇరిగేషన్ ఎస్సీ శివధర్మతేజ, అధికారులు సత్యనారాయణ, రామకిశోర్, ప్రేమ్‌చంద్, ఆకాశ్ వర్మ పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులోకి ఎరువులు

పెన్‌పహాడ్, జనవరి 29: 'యూరియా కోసం క్యూలో చెప్పులు.. అనంతారంలో బారులుదీరిన రైతులు' శీర్షికన మంగళవారం నమస్తే తెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. బుధవారం మండలంలోని అనంతారం పీఏసీఎస్ కార్యాలయంలో యూరియా అధిక మొత్తంలో అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్ రెడ్డి యూరియా నిల్వలను పరిశీలించారు. ఎరువుల నిల్వలను సొసైటీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. సొసైటీలో రైతులకు సరిపడా ఎరువులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అనిల్‌కుమార్, ఏఈఓ శ్రావణి, సొసైటీ సభ్యులు లక్ష్మారెడ్డి, సతీశ్, రైతులు పాల్గొన్నారు.

జంతువులతో ప్రేమగా వ్యవహరించాలి

- జిల్లా పశువైద్యాధికారి శ్రీనివాసరావు

విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న జిల్లా పశువైద్యాధికారి శ్రీనివాసరావు

కోదాడ రూరల్, జనవరి 29: జంతువులతో విద్యార్థులు ప్రేమ పూర్వకంగా వ్యవహరించాలని జిల్లా పశువైద్యాధికారి డి.శ్రీనివాసరావు అన్నారు. జంతు సంక్షేమ వారోత్సవాల సందర్భంగా బుధవారం కోదాడలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజాభివృద్ధిలో పశుసంపద ఒక భాగమని, పర్యావరణ పరిరక్షణలో పశువుల భాగస్వామ్యం ఉందని పేర్కొన్నారు. కాగా, అంతకుముందు పాఠశాల విద్యార్థులతో కలిసి పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. అనంతరం నేటి సమాజంలో పశుపోషణ అనే అంశంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతులను అందజేశారు. కోదాడ ప్రాంత పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి.పెంటయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హెచ్ఎం డి.మార్కండేయ, డాక్టర్ రవి, డాక్టర్ వీరారెడ్డి, డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ మధు, డాక్టర్ సురేంద్ర, ఉపాధ్యాయులు వీరబ్రహ్మాచారి, బడుగుల సైదులు, ముక్తార్, నర్సమ్మ, బాలస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

'మందుల వాడకంతో క్షయ వ్యాధి నివారణ'

హుజూర్‌నగర్, జనవరి 29: క్రమం తప్పకుండా మందులను వాడితే క్షయ వ్యాధిని నివారించొచ్చని డిప్యూటీ డీఎంహెచ్ఓ జయమనోరి అన్నారు. పట్టణ పరిధిలోని గోవిందాపురంలో బుధవారం నిర్వహించిన నిక్షయ్ శివర్ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ పాల్గొని మాట్లాడారు. రెండు వారాలకు మించి దగ్గు ఉన్నా, రాత్రివేళల్లో జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే పరీక్ష చేయించుకోవాలన్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయితే ప్రభుత్వమే ఉచితంగా మందులు అందజేస్తుందని తెలిపారు. ఎన్‌హెచ్ఎం ప్రోగ్రాం అధికారి ఉమ, మెడికల్ ఆఫీసర్ వేణుగోపాల్, హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ, కమ్యూనిటీ ఆఫీసర్ పద్మ, పీహెచ్ఎన్ నూర్జహాన్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి : పీఆర్‌టీయూ

కోదాడ, జనవరి 29: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలో వరంగల్, ఖమ్మం, నల్లగొండ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న పీఆర్‌టీయూ అభ్యర్థి పింగలి శ్రీపాల్‌రెడ్డిని ఆదరించాలని మాజీ ఎమ్మెల్సీ, పీఆర్‌టీయూ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బి. మోహన్‌రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కోదాడ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీపాల్ రెడ్డిని గెలిపిస్తే ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడంతో పాటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మాజీ అధ్యక్షుడు బొల్లు రాంబాబు, రాష్ట్ర మాజీ అసోసియేట్ ప్రెసిడెంట్ ఓరుగంటి రవి తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిని దూషించిన కేసులో ఆరు నెలల జైలు

గరిడేపల్లి, జనవరి 29: ఓ వ్యక్తిని దూషించడంతో పాటు దాడికి యత్నించిన ఘటనలో మండలంలోని కుతుబ్‌షాపురం గ్రామానికి చెందిన గుండా లింగయ్యకు నల్లగొండ అదనపు డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి ఎన్.రోజారమణి 6 నెలల జైలు శిక్ష, రూ.3 వేల జరిమానా విధిస్తూ బుధవారం తీర్పు వెలువరించారు. వివరాలిలా ఉన్నాయి.. 2019లో కుతుబ్‌షాపురం గ్రామానికి చెందిన నకిరేకంటి వెంకటయ్యతో గుండా లింగయ్య డప్పు కొట్టే విషయంలో గొడవపడి దూషించడంతో పాటు దాడికి యత్నించాడు. ఈ ఘటనపై వెంకటయ్య ఫిర్యాదు మేరకు అప్పటి గరిడేపల్లి ఎస్ఐ సైదులు కేసు నమోదు చేశారు. కోదాడ డీఎస్పీ సుదర్శన్‌రెడ్డి ఈ కేసును దర్యాప్తు చేసి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. వెంకటయ్యను దూషించినట్లు రుజువు కావడంతో లింగయ్యకు 6 నెలలు జైలు, రూ.3 వేల జరిమానా విధిస్తూ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి ఎన్.రోజా రమణి తీర్పు వెలువరించారు.

ఆలయంలో వస్తు విక్రయాలకు ఫిబ్రవరి 2న వేలం

చివ్వెంల, జనవరి 29: వల్లభాపురం గ్రామ ఆవాసం జగన్‌నాయక్ తండాలోని ఏచర్ల ముత్యాలమ్మ ఆలయం వద్ద ఫిబ్రవరి 16 నుంచి ఐదు రోజుల పాటు జాతర జరుగనుంది. ఈ జాతరలో వివిధ రకాల వస్తువుల విక్రయానికి సంబంధించి ఫిబ్రవరి 2వ తేదీన వేలం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ బానోత్ నాగార్జున నాయక్, గౌరవాధ్యక్షుడు మొగదాల లక్ష్మణ్‌గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొబ్బరికాయలు, లడ్డూ, పులిహోర, పూల విక్రయాలకు, తలనీలాలు, కొబ్బరిచిప్పల సేకరణకు, తలనీలాలు తీయడానికి బహిరంగ వేలం పాటలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

'ఉపాధి హామీ ఉద్యోగులకు పే స్కేల్ వర్తింపజేయాలి'

చివ్వెంల: ఎంపీడీఓ సంతోశ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఉపాధి హామీ ఉద్యోగులు

చివ్వెంల, జనవరి 29: తమకు పే స్కేల్ వర్తింపజేయాలని ఉపాధి హామీ ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం ఎంపీడీఓ సంతోశ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పే స్కేల్‌తో పాటు పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో ఈసీ జ్యోతి, టెక్నికల్ అసిస్టెంట్లు దుర్గాభవాని, విజయ్, సరిత తదితరులు పాల్గొన్నారు.

మోతె: పే స్కేల్ వర్తింపజేయాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఈజీఎస్ కార్యాలయం ఎదుట ఉపాధి హామీ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈసీ శ్రీహరి, టెక్నికల్ అసిస్టెంట్లు ఉమ్లా నాయక్, సురేశ్, రామయ్య, కంప్యూటర్ ఆపరేటర్లు, ఫీల్డ్ అసిస్టెంటు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: సమస్యలపై ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావుకు ఉపాధి హామీ ఉద్యోగులు వినతి పత్రం అందజేశారు. ఏపీఓ రవి, ఈసీ మహేశ్, టీఏలు పాల్గొన్నారు.

ఆత్మకూర్.ఎస్: ఎంపీడీఓ హసీంకు ఉపాధి హామీ ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు. ఏపీఓ ఈశ్వర్, సీఓ మల్లికార్జున్, సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు.

మద్దిరాల: ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డికి ఉపాధి హామీ ఉద్యోగులు తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు.ఏపీఓ వెంకన్న, టీఏ అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఉప కారాగారం తనిఖీ

సూర్యాపేట లీగల్, జనవరి 29: జిల్లా కేంద్రంలోని ఉప కారాగారాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి.శ్రీవాణి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఖైదీలకు పెడుతున్న ఆహారం, అందుతున్న వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఖైదీలతో మాట్లాడారు.

'పిల్లల బరువును నమోదు చేయాలి'

నూతనకల్, జనవరి 29: అంగన్‌వాడీ కేంద్రాల పిల్లల బరువు, ఎత్తు వివరాలను ఎప్పటికప్పుడు పోషణ్ ట్రాకర్ యాప్‌లో నమోదు చేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజులత సూచించారు. బుధవారం మండల కేంద్రంలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పిల్లలకు మెనూ ప్రకారం ఫీడింగ్ అందించాలని సూచించారు. టీచర్లు సమయపాలన పాటించాలని అన్నారు.

పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కిరణ్

అర్వపల్లి, జనవరి 29: పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన పోలేబోయిన కిరణ్ మూడోసారి ఎన్నికయ్యారు. బుధవారం ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహించిన రెండు పీడీఎస్‌యూ సంఘాల విలీన సభలో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కిరణ్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో విద్యారంగ సమస్యలపై నిరంతర పోరాటాలు చేస్తామని తెలిపారు.

నేడు ఉచిత పశు వైద్య శిబిరం

మేళ్లచెర్వు, జనవరి 29: స్థానిక మైహోం సిమెంట్ ఇండస్ట్రీస్, పశుసంవర్థకశాఖ సంయుక్త ఆధ్వర్యంలో వేపలమాధవరం గ్రామంలో గురువారం ఉదయం 8 గంటల నుంచి ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పశు పోషకులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఆర్థిక సాయం

మునగాల, జనవరి 29: మండల కేంద్రానికి చెందిన వెంగళం రాంబాయమ్మ అనే మహిళ అనారోగ్యంతో బాధపడుతుండగా.. ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం బీసీ సంఘం మండలాధ్యక్షుడు చింతకాయల నాగరాజు బుధవారం రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు. తాటికొండ సురేశ్, కాళేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సరిపడా యూరియా : ఏఓ

చివ్వెంల, జనవరి 29: యాసంగి సాగుకు రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయాధికారి డి.వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కేంద్రాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. మండల కేంద్రంతో పాటు వట్టిఖమ్మంపహాడ్, బండమీది చందుపట్ల పీఏసీఎస్ ఉప కేంద్రాల్లో తగినంత యూరియా అందుబాటులో ఉందని తెలిపారు.

డైరీ ఆవిష్కరణ

కోదాడ రూరల్/కోదాడ టౌన్, జనవరి 29: తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరీ సంఘం డైరీని పట్టణ తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో కోదాడ ప్రాంతీయ పశువైద్య సంచాలకుడు డాక్టర్ పి.పెంటయ్యతో కలిసి జిల్లా పశువైద్యాధికారి డి.శ్రీనివాసరావు బుధవారం ఆవిష్కరించారు. వెటర్నరీ సంఘం జిల్లా అధ్యక్షుడు పోటు వెంకటేశ్వరావు, శేఖర్, చిరంజీవి, రవికుమార్, మధు, సురేంద్ర, శ్రీనివాస్, మురళి, శ్రీలత, అరుణ, శేషగిరి రావు, సాయికృష్ణ పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా మురళి

కోదాడ రూరల్, జనవరి 29: ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షుడిగా సలిగంటి మురళి ఎన్నికయ్యారు. జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గింజల అప్పిరెడ్డి సమక్షంలో బుధవారం కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన టీడబ్ల్యూజే ఐజేయూ ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ సమావేశంలో మురళిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వాహనదారులు రోడ్డు నిబంధనలను పాటించాలి : ఎమ్మెల్యే

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సామేల్

తిరుమలగిరి, జనవరి 29: వాహనదారులు రోడ్డు భద్రతా నిబంధనలను పాటించాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన రోడ్డు భద్రతా అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాటాడారు. మద్యం సేవించి, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకుండా వాహనాలు నడపరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓ సురేశ్‌రెడ్డి ఎంవీఐ భాస్కర్‌రెడ్డి, ఎంఈఓ శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

'పైప్‌లైన్ ఏర్పాటుకు భూములు ఇవ్వం'

చింతలపాలెం, జనవరి 29: మండలంలోని వెల్లటూరులో నిర్మించనున్న ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకంపై బుధవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతులతో హుజూర్‌నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతులు ఎత్తిపోతల పథకానికి సంబంధించిన పైప్‌లైన్ ఏర్పాటుకు తమ భూములను ఇవ్వబోమని తెలిపారు. అనంతరం వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.. రైతుల అభ్యంతరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. తాసీల్దార్ సురేందర్ రెడ్డి, ఆర్ఐ వాసుదేవరావు పాల్గొన్నారు.

బైక్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు..ఒకరికి స్వల్ప గాయాలు

హుజూర్‌నగర్ రూరల్, జనవరి 29: మండలంలోని గోపాలపురం శివారులో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కోనాయిగూడెం గ్రామానికి చెందిన వెంకటరెడ్డి అనే వ్యక్తి పని నిమిత్తం బైక్‌పై హుజూర్‌నగర్ వెళ్తున్నాడు. గోపాలపురం శివారులోని పెట్రోల్ బంక్ సమీపంలోకి రాగానే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు డిపోకు చెందిన టీఎస్ 28 టీబీ 3324 నంబర్ గల ఆర్టీసీ బస్సు ఎదురుగా వచ్చిన లారీని తప్పించబోయి బైక్‌ను ఢీకొట్టడంతో వెంకటరెడ్డికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికుల సమకారంతో బాధితుడిని హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

ఉపాధ్యాయులతో విద్యార్థులు

ఆత్మకూర్.ఎస్, జనవరి 29: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులుగా విద్యార్థులు ఆకట్టుకున్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు హెచ్ఎం శ్రవణ్‌కుమార్ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలి'

చివ్వెంల, జనవరి 29: రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను 24 గంటల పాటు అందించాలని గ్రామీణ పేదల సంఘం జిల్లా కార్యదర్శి కొనకంచి వ